



19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్

బుధవారం 14 జనవరి 2026 పేజీలు 10



సమావేశంలో మాట్లాడుతున్న సభితారెడ్డి

### సీఎం రేవంత్ వికారాబాద్ జిల్లా బిడ్డవో.. పాలమూరు బిడ్డవో

# ముందు తేల్చుకో...!

- వికారాబాద్ జిల్లా పేరును తొలగిస్తే మరో ఉద్యమం
- కేసీఆరే తెలంగాణకు శ్రీరామ రక్ష
- మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగరవేద్దాం
- మాజీ మంత్రి,ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి
- సీఎం రేవంత్ జిల్లా జోలికి వస్తే అగ్నిగుండమే
- మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలి
- మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్

వికారాబాద్ జిల్లాప్రతినిధి,మేజర్‌న్యూస్(జనవరి13):సీఎం రేవంత్ రెడ్డి ముందుగా వికారాబాద్ జిల్లా బిడ్డనా లేక పాలమూరు బిడ్డనా తేల్చుకోవాలని మాజీ మంత్రి,ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి సూచించారు.తెలంగాణ రాష్ట్ర ప్రధాత కేసీఆరే రాష్ట్రానికి శ్రీ రామ రక్ష అని,కేసీఆర్ ఉన్నపుడు సంక్షేమ పథకాలతో రాష్ట్రం కళకళలాడుతుండేదని ఆమె పేర్కొన్నారు.మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్ ఆధ్వర్యంలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె ఆనంద్‌తో కలిసి పార్టీ నాయకులకు దిశా నిర్ధేశం చేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ.....వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో జిల్లాలోని 4 మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ జెండా ఎగరవేద్దామని చెప్పారు.గత మున్సిపల్ ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించిన వెంటనే వికారాబాద్ జిల్లాల్లో అభివృద్ధి పనులు చేశామని,జిల్లా కేంద్రంలోని ప్రధాన రోడ్డు విస్తరణ పనులు చేశామని ,దానికి వ్యాపారస్తుల కృషి మరువలేనిదని అన్నారు.గత ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి వల్లే వికారాబాద్ ఆర్ ఓ బి(రైల్వే బ్రిడ్జి),ఆనంతగిరిలో టూరిజంకు నిధులు కేటాయించడం జరిగిందన్నారు.రూ.60 కోట్ల నిధులు కేటాయించడం జరిగిందని,అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పనులు చేయలేదని విమర్శించారు. ముఖ్యమంత్రి జిల్లా అయిన వికారాబాద్ లోని గురుకులల విద్యార్థులకు నాణ్యమైన భోజనం

మిగతా 2లో


సమావేశంలో మాట్లాడుతున్న ఆనంద్



### తల్లిదండ్రులకు అండగా ప్రభుత్వం

# 'ప్రణామ్'తో కొత్త జీవితం



- ఒంటరి వృద్ధులకు భరోసా – దేశంలోనే తొలిసారి తెలంగాణలో డే కేర్ సెంటర్లు
- జీడిమెట్ల, శామీర్పేట్‌లలో 'ప్రణామ్' కేంద్రాల ప్రారంభం
- వృద్ధుల ఆరోగ్యం– ఉల్లాసమే లక్ష్యంగా ప్రభుత్వ వినూత్న అడుగు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 13): నేటి సమాజంలో కొందరు పిల్లలు వృద్ధులైన తమ తల్లిదండ్రులను పట్టించుకోకుండా, ఒంటరిగా వదిలేస్తున్న పరిస్థితులు పెరుగుతున్నాయి. అలాంటి నిర్లక్ష్యానికి గురైన వృద్ధులకు అండగా నిలవాలనే ఉద్దేశంతో

మిగతా 2లో

# క్రీడలు జీవితంలో భాగం కావాలి



- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి
- స్వామి వివేకానంద 25వ సిల్వర్ జూబ్లీ కబడ్డీ పోటీల ముగింపుకార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- యువశక్తి వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించే ప్రధాన శక్తి

2లో

# తల్లిదండ్రులకు అండగా ప్రభుత్వం

# 'ప్రణామ్'తో కొత్త జీవితం









*మొదటిపేజీ తరువాయి...*

తెలంగాణ ప్రభుత్వం చారిత్రకమైన, వినూత్న సంక్షేమ చర్యను ప్రారంభించింది. దేశంలోనే తొలిసారిగా ఒంటరిగా జీవిస్తున్న వృద్ధుల సంరక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 'ప్రణామ్' పేరిట డే కేర్ సెంటర్లను ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని జీడిమెట్ల మరియు శామీర్పేట్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వయోవృద్ధుల డే కేర్ సెంటర్?1 - 2లను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మంగళవారం హైదరాబాద్ ప్రజాభవన్ నుంచి లైవ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ డే కేర్ సెంటర్లలో వయోవృద్ధులు ప్రశాంతంగా, గౌరవప్రదంగా గడిపేలా అన్ని ఏర్పాట్లు చేశారు. విశాలమైన భవనాలు, అవసరమైన మౌలిక వసతులతో పాటు వృద్ధుల మానసిక?శారీరక ఉల్లాసం కోసం చెస్, క్యారమ్స్ వంటి వినోదాత్మక ఆటల సదుపాయాలను కల్పించారు.వయోవృద్ధుల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ, వారానికి ఒకసారి మెడికల్ ఆఫీసర్ మరియు ఏఎన్ఎం ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. అవసరమైన వైద్య సూచనలు, మందులు అందించడంతో పాటు ప్రతి రోజు పౌష్టికాహారం అందించే విధంగా ఏర్పాట్లు చేశారు. ఈ డే కేర్ సెంటర్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో మహిళ, శిశు, వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి శారద, ప్రాజెక్ట్ డైరెక్టర్?డీఆర్‌డీఏ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సభ్యులు, సీడీపీఓ రేణుక, సూపర్వైజర్లు, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ వికారాబాద్ జిల్లా బిడ్డవో.. పాలమూరు బిడ్డవో ముందు తేర్చుకో...!

*మొదటిపేజీ తరువాయి...*

అందడం లేదని మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికలో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఉన్నవాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లి కాంగ్రెస్ ను ఎండగట్టాలని పిలుపునిచ్చారు.అన్ని మున్సిపల్ లో బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లను గెలిపోయించుకొని చైర్మన్ పదవులను కైవసం చేసుకోవాలని అన్నారు.బీఆర్ఎస్ పార్టీ నాయకులందరూ కలిసికట్టుగా పని చేస్తేనే ఇది సాధ్యం అవుతుందని నాయకులకు దిశ నిర్దేశం చేశారు.కేసీఆర్ పేరును చెరపాలని రేవంత్ రెడ్డి కుట్రలు చేస్తున్నారని,వాటిని చెరపడం ఎవ్వరి వల్ల కాదన్నారు.నిరుద్యోగులకు జాబ్ క్యాలండర్ వేయకుండా ఇబ్బదులకు గురి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కడిగి పారేసేందుకు నిరుద్యోగులు సైతం సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు.

మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ మాట్లాడుతూ...వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీకి మంచి రోజులు వస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కె.గోపాల్ ముదిరాజ్,నాయకులు శుభప్రద్ పటేల్,నాగేందర్ గౌడ్, మల్లికార్జున్,సుభాన్ రెడ్డి,మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ ఎస్.డి గాయాజ్ తదితరులు ఉన్నారు.

# రాజకీయాలు వద్దు అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుదాం..

- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్...
- కంసాన్‌పల్లి, గిరాయిగుట్ట గ్రామాల బీటీ రోడ్ల పనులు ప్రారంభం



ఫరూఖ్ నగర్, మేజర్‌న్యూస్(జనవరి 13 ) : గ్రామాల్లో అభివృద్ధి సంక్షేమాల అంశాల్లో రాజకీయాలు వద్దు అని ప్రగతి సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుదాం అని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కంసాన్‌పల్లి, గిరాయిగుట్ట గ్రామ పంచాయతీల బీటీ రోడ్డు నిర్మాణ పనులను ఆయా గ్రామాల సర్పంచులు గ్రామస్థులతో కలిసి ప్రారంభించారు. రాజకీయాలు గ్రామాల అభివృద్ధికి ఆటకం కాకుడదు అని, కలిసి కట్టుగా ప్రగతి సాధిద్దాం అని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో మరిన్ని నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతా అని అన్నారు. అనంతరం గిరాయిగుట్ట లక్ష్మీనరసింహా స్వామి దేవాలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అతి పూరతమైన లక్ష్మీనరసింహా స్వామి దేవాలయం అని ఆయన ఆశీస్సులతో అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిలాలని, దేవాలయ అభివృద్ధికి తనవంతుగా పూర్తి సహాయ సహకారలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నరేందర్‌రెడ్డి, నాయకులు రాయికల్ శ్రీనివాస్, సుదర్శన్, ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు జీవితంలో భాగం కావాలి



**మహేశ్వరం,మేజర్‌న్యూస్( జనవరి 13):** ప్రతి ఒక్కరి జీవితంలో క్రీడలు భాగం కావాలని కేంద్ర బొగ్గు ,గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్వామి వివేకానంద జన్మదినాన్ని పురస్కరించుకొని మండలంలోని పెండ్యాల గ్రామంలో నిర్వహించిన 25వ సిల్వర్ జూబ్లీ స్వామి వివేకానంద కబడ్డీ చాలెంజ్ టోర్నమెంట్‌కు ముగింపు కార్యక్రమానికి కేద్రమంత్రి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ, భారతదేశానికి అపారమైన యువశక్తి ఉందని, ఆ యువశక్తే 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని సాధించే ప్రధాన శక్తిగా మారనుందని పేర్కొన్నారు. క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని, స్వామి వివేకానంద బోధనలు యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని ఆయన అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే ప్రతిభావంతులైన యువ క్రీడాకారులను ప్రోత్సహించడంపై దృష్టి సారిస్తోంది అని అన్నారు. గ్రామీణ స్థాయిలో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం...పోటీల నిర్వహణకు కృషి చేసిన నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ,జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములుయాదవ్, జాతీయ కిసాన్ మోర్చా సభ్యులు పాపయ్య గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు యాదిష్, మాజీ ఎంపీపీ కుండె వెంకటేష్, గ్రామ సర్పంచ్ జగన్‌మోహన్‌రెడ్డి , టోర్నమెంట్ ఫౌండర్ విష్ణువర్ధన్, జిల్లా కార్యదర్శి అయిళ్ల యాదయ్య గౌడ్, మంత్రి రాజేష్,సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి, గిరిజన మోర్చా నాయకులు దేశ్యా నాయక్, మండల ప్రధాన కార్యదర్శులు వనంపల్లి శ్రవణ్, ఉపేందర్, మండల ప్రజా ప్రతినిధులు వివిధ గ్రామస్తులు పెద్ద క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

# ఇందూర్‌లో ఘనంగా మైసమ్మకు బోనాలు...

▶▶ పెద్ద ఎత్తున తరలి వచ్చిన భక్తులు

▶▶ మొక్కులు తీర్చుకున్న గ్రామస్థులు







పెద్దేముల్,మేజర్ న్యూస్ (జనవరి 13): పెద్దేముల్ మండల ఇందూరు గ్రామంలో మంగళవారం మైసమ్మ దేవతకు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున బోనాలు తీశారు. గ్రామాన్ని చల్లంగా చూడాలని ... గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఆర్యోగంగా ఉండాలని ... వర్షాలు సమృద్దిగా కురువాలని ... పాడి పంటలు అనుకూలంగా పండాలంటూ ఇందూరు గ్రామ ప్రజలు మైసమ్మ తల్లికి జాతరను ఘనంగా నిర్వహించారు. గడప గడపకు బోనాలతో తరలి వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించి , మొక్కులు తీర్చుకున్నారు.కుల మతం బేదం లేకుండా పండుగల్లో పాల్గోన్నారు. మా గ్రామాన్ని చల్లంగా చుడాలని , పాడి పంటలు సమృద్దిగా పండాలంటు మైసమ్మ దేవతకు గ్రామస్థులు, రైతులు, వ్యాపారస్థులు మొక్కులు తీర్చుకున్నారు. పోతురాజు విన్యాసాలు, ఏర్పులమ్మ భవిష్యవాణీ జాతరలో ప్రత్యేక ఆకర్షణ నిలచింది. ఇందూరు గ్రామ ప్రజలు మూడు రోజుల ముందే గ్రామ శివారులో ఉన్న దేవతకు ప్రత్యేక పూజలతో పాటు అభిషేకాలు చేశారు.ప్రతి మూడేళ్లకు ఓ సారి అమ్మవారికి జాతర తీయనున్నట్లు గ్రామ పెద్దలు తెలియచేశారు.ఇందూరు గ్రామ ప్రజలతో పాటు వివిధ గ్రామాల ప్రజలు మైసమ్మ తల్లి ( అమ్మవారు) జాతరల్లో పెద్ద ఎత్తున పాల్గోన్నారు.అదేవిదంగా ఈ నెల 15న ఊరడమ్మ తల్లి జాతర నిర్వహించడం జరుగుతుందని గ్రామ ప్రజలు తెలియచేశారు.





# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, ఆరోగ్యాన్ని కలిగిస్తాయి...

★ యువ నాయకుడు పరిగి ఎమ్మెల్యే తనయుడు రితిక్ రెడ్డి





చౌడాపూర్,మేజర్ న్యూస్ (జనవరి 13):చౌడాపూర్ మండల పరిధిలోని పలు గ్రామాలలో సంక్రాంతి సంబరాలలో భాగంగా యువజన సంఘాల, రాజకీయ నాయకుల ఆధ్వర్యంలో యువకులు క్రీడలను ఎంతో ఉత్సాహంగా నిర్వహించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు నాయకులు, క్రీడాకారులు మాట్లాడుతూ... క్రీడలు శారీరక దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు.పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు.





# గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి...

★బండమీది తండ సర్పంచ్ దివ్య శంకర్ నాయక్



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 13): గ్రామ భివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని బండమీది తండ సర్పంచ్ దివ్య శంకర్ నాయక్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని బండమిాది తండాలో రోడ్లకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను, చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తామన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. గ్రామభివృద్ధి ద్వేయంగా ముందుకు సాగుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రాజు, మోహన్, గణేష్, లక్ష్మణ్, మోతిలాల్, రాకేష్, రాములు, చందర్, బాబ్యా, విశాల్, గోపాల్ తదితరులు ఉన్నారు.



## అక్కంపల్లి గ్రామంలో ఘనంగా కోట మైసమ్మ బోనాలు....





యాలాల, మేజర్ న్యూస్(జనవరి 13): మండల పరిధిలోని అక్కంపల్లి గ్రామంలోని కోట మైసమ్మ ఆలయంలో మంగళవారం కోలాహలంగా బోనాల ఉత్సవం జరిగింది. ఉదయాన్నే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించారు. సంప్రదాయ వేషధారణలో మహిళలు బోనాలతో ఆలయానికి చేరుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించడం జరిగింది.విద్యుత్ దీపాల అలంకరణ, డప్పుల మోగింపులు, పోతురాజు నృత్యాలు ఉత్సవ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ర్యాల పేట్ లక్ష్మీరాములు, మాజీ సర్పంచ్ లక్ష్మినారాయణ,గ్రామ పెద్దలు ఉద్దేరి మల్లప్ప, నగేష్,రమేష్,యువకులు, గ్రామస్తులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగలు సమాజానికి శుభసంకేతాలు...

★పోచారం మాజీ మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



ఘట్‌కేసర్ రూరల్, మేజా న్యూస్ (జనవరి 13) : తెలుగు ప్రజల జీవన విధానాన్ని ప్రతిబింబించే భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగలు ప్రతి కుటుంబంలో ఆనందం, ఐక్యతను నింపాలని పోచారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి ఆకాంక్షించారు. పండుగల సందర్భంగా ఆయన పోచారం డివిజన్ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. భోగి పండుగ పాతదాన్ని విడిచిపెట్టి కొత్త ఆశయాలతో ముందుకు సాగేందుకు స్ఫూర్తినిస్తుందన్నారు. మకర సంక్రాంతి రైతుల కష్టానికి గౌరవం తెలిపే మహత్తర పర్వదినమని పేర్కొన్నారు. కనుమ పశుసంపద ప్రాధాన్యతను గుర్తుచేసే ప్రత్యేక పండుగగా నిలుస్తుందన్నారు. ఈ మూడు పండుగలు కుటుంబాలు, బంధువుల మధ్య అనుబంధాన్ని మరింత పటిష్టం చేస్తాయని తెలిపారు. ప్రజలందరూ పండుగలను ఆడంబరాలకు దూరంగా, సాదాసీదాగా ఆనందంగా జరుపుకుంటూ పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. యువత మంచి విలువలు అలవరుచుకుని సమాజాభివృద్ధిలో ముందుండాలని సూచించారు. డివిజన్ ప్రజలందరికీ ఆరోగ్యం, శాంతి, సౌభాగ్యం కలగాలని కోరుతూ మరోసారి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## సంక్రాంతి పండుగలతో గ్రామ జీవనానికి పునర్వైభవం..

★బీఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు మందడి సురేందర్ రెడ్డి



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 13) : గ్రామీణ జీవనాన్ని ప్రతిబింబించే భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగలు సమాజంలో సౌభ్రాతృత్వాన్ని పెంపొందించాలని పోచారం మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మందడి సురేందర్ రెడ్డి అన్నారు. పండుగల సందర్భంగా ఆయన పోచారం డివిజన్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పంట పండిన ఆనందాన్ని పంచుకునే పర్వదినమని, రైతుల శ్రమకు గౌరవ సూచకంగా ఈ పండుగను జరుపుకోవాలన్నారు. భోగి పాత ఆలోచనలను తొలగించి కొత్త ఆశయాలకు నాంది పలుకుతుందని, కనుమ పశుసంపద ప్రాధాన్యతను గుర్తు చేసే పండుగగా నిలుస్తుందన్నారు. ఈ మూడు పండుగలు కుటుంబాలు, బంధువులు, గ్రామాల మధ్య ఐక్యతను మరింత బలపరుస్తాయని చెప్పారు. ప్రజలందరూ పండుగలను సాదాసీదాగా, ఆనందోత్సాహాలతో జరుపుకుంటూ, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. యువత మంచి విలువలు అలవరుచుకుని సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. డివిజన్ ప్రజల ఆరోగ్యం, శాంతి, సౌభాగ్యం కోసం ఆకాంక్షిస్తూ మరోసారి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## పండుగలతో ప్రజల జీవితాల్లో కొత్త ఉత్సాహం రావాలి..

▶▶ ప్రజలందరికి బోగి, సంక్రాంతి,కనుమ శుభాకాంక్షలు

▶▶ బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు, ఎస్వైఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సామల సందీప్ రెడ్డి



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 13) : భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగలు ప్రజల జీవితాల్లో ఆనందం, ఆశాభావాన్ని నింపాలని బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు, ఎస్వైఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సామల సందీప్ రెడ్డి అన్నారు. పండుగల సందర్భంగా ఆయన పోచారం డివిజన్ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు ప్రజల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలైన ఈ పండుగలు సమాజంలో ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. భోగి పాత ఆలోచనలను వీడించి కొత్త ఆశయాలతో ముందుకు సాగేందుకు స్ఫూర్తినిస్తుందని, మకర సంక్రాంతి రైతుల శ్రమకు గౌరవం తెలిపే మహత్తర పర్వదినమని తెలిపారు. కనుమ పశుసంపద ప్రాధాన్యతను గుర్తుచేసే ప్రత్యేక పండుగగా నిలుస్తుందన్నారు. ప్రజలందరూ పండుగలను ఆడంబరాలకు దూరంగా, సాదాసీదాగా ఆనందంగా జరుపుకుంటూ పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. యువత మంచి విలువలు అలవరుచుకుని సమాజ అభివృద్ధికి భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. డివిజన్ ప్రజలందరికీ ఆరోగ్యం, శాంతి, సౌభాగ్యం కలగాలని ఆకాంక్షిస్తూ మరోసారి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజలకిచ్చిన హామీలను నెరవేరుస్తా

## -మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్





చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 13) : ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తానని మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు, గొల్లపల్లి సర్పంచ్ లొంక శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మంగళవారం గొల్లపల్లి గ్రామంలో గ్రామసభ నిర్వహించి గ్రామస్తులు, పంచాయతీ పాలకవర్గ సభ్యులతో గ్రామాభివృద్ధిపై చర్చించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గొల్లపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తానని చెప్పారు. ప్రభుత్వ పాఠశాల శిథిలావస్థలో ఉన్నందున ఎమ్మెల్యే కాలె యాదయ్య సహకారంతో కొత్త భవనం ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. కొత్త పంచాయతీ భవనం, సీసీ రోడ్లు, వీధిలైట్లు, అండర్ డ్రైనేజ్ నిర్మాణాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని తెలిపారు. గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యలు పరిష్కరిస్తానని చెప్పారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ హరితబోజిరెడ్డి, వార్డు సభ్యులు చాకలి శ్రీనివాస్, కందికొండ మానసమహేశ్‌గౌడ్, కందికొండ నరేష్, కుమ్మరి రమాదేవిరామకృష్ణ, జి.సంతోషయాదయ్య, న్యాలట శివకుమార్, సాలె శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి బి.సంగారెడ్డి, నాయకులు లక్ష్మణ్‌గౌడ్, విఘ్నేశ్‌గౌడ్, జి.చంద్, కె.కృష్ణ, కె.గోపాల్ తదితరులు ఉన్నారు.

# అన్ని కులాలను గౌరవించే విధంగా రెడ్డి సేవా సమితి పనిచేయాలి



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జనవరి 13)అన్ని కులాలను గౌరవించే విధంగా రెడ్డి సేవా సమితి పనిచేయాలనిపాలమూరు రెడ్డి సేవా సమితి నాయకులు చెప్పారు. మంగళవారం పట్టణంలో సమితి క్యాలెండర్ ను వారు ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ రెడ్డి సేవసమితి అందరికీ అండగా ఉంటూ ఆపద సమయంలో ఆదుకోవాలని, నిరుపేదలైన రెడ్డి కులస్తులకు విద్య, వైద్యంలో ఆర్థిక సహాయం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెన్నారెడ్డి, కొండల్ రెడ్డి, రూపం వెంకటరెడ్డి, నరసింహారెడ్డి, ప్రతాపరెడ్డి, శ్రీధర్ రెడ్డి, లక్ష్మారెడ్డి ,భగవాన్ రెడ్డి, జంగారెడ్డి, రఘుపతి రెడ్డి, లోహిత్ రెడ్డి ,నర్సిరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, భూపతిరెడ్డి,పాల్గొన్నారు.

# గృహజ్యోతి పథకంతో కుటుంబాలలో వెలుగులు నింపిన ప్రభుత్వం

## మార్కెట్ కమిటీ డైరెక్టర్ అంకగళ్ల పుష్పదర్శన్



కందుకూరు, మేజర్‌న్యూస్(జనవరి 13): ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం 200 యూనీట్లు ఉచిత విద్యుత్ అందించి కుటుంబాలలో వెలుగులు నింపిందని మార్కెట్ కమిటీ డైరెక్టర్ అంకగళ్ల పుష్ప దర్శన్ అన్నారు.ప్రభుత్వం అందిస్తున్న జీరో బిల్లు కరెంట్ పొందుతున్న లబ్దిదారులకు డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క లేఖలు పంపుతూ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం మండలంలోని నేదునూరులో ప్రభుత్వం అందిస్తున్న 200 యూనీట్ల జీరో బిల్లు 700 మంది లబ్దిదారులకు సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పిలుపు మేరకు లబ్దిదారులకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా మైనార్టీ సెల్ ప్రధానకార్యదర్శి ఎండి అఫ్జల్‌బేగ్, నాయకులతో కలిసి ప్రొసిడింగ్‌లు అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడ లేనువంటి పథకాన్ని గృహ అవసరాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. కార్యక్రమంలో కె.మహేష్, ఏ.శ్రీనివాస్,ఏ.పోశయ్య, కృష్ణయ్య,బి.జంగయ్య, మహిళలు లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్‌ను వెంటనే ఎత్తివేయాలి

## – జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 13) పట్టణ కేంద్రంలో నీ 13 వ వార్డు కమల నగర్ కాలనీలో ఇళ్ల మధ్య ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డు ను వెంటనే ఎత్తివేయాలని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి డిమాండ్ చేశారు. మంగళవారం డంపింగ్ యార్డ్ ఎత్తివేయాలని మున్సిపల్ కార్యాలయం ముందు బిజెపి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచారి మాట్లాడుతూ జన వాసాల మధ్య మున్సిపాలిటీ అక్రమంగా డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడంతో దుర్వాసన వెదజల్లుతూ ఈగలు, దోమలు విజృంభిస్తున్నాయని, ప్రజలు అనారోగ్య సమస్యలతో సతమత మవుతున్నారని తెలిపారు. చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని కాలనీ వాతావరణం కలుషితమై ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా వాటిల్లుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంపై కమిషనర్ వెంటనే స్పందించి డంపింగ్ యార్డ్ ను తొలగించాలని ఆయన కోరారు. అనంతరం కమిషనర్ శంకర్ కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు హరి ప్రసాద్, నరసింహ, విక్రం రెడ్డి, దుర్గయ్య, శ్రీకాంత్ సింగ్, విజయ కృష్ణ, లక్ష్మణ్, దుద్దు కృష్ణ, రవి రాథోడ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# బోరు మోటరు ప్రాంభించిన సర్పంచ్... హర్షం వ్యక్తం చేసిన గిరిజనతండ ప్రజలు..



ఫరూఖ్‌నగర్,మేజర్‌న్యూస్( జనవరి 13 ) : గ్రామంలో త్రాగునీటి సమస్యను అధిగమించేందుకు సర్పంచ్ సొంత నిధులతో గ్రామ పంచయాతీ అనుంబంధ రెండు గ్రామాల్లో బోరు వేయించి, మోటరు ప్రారంభించారు. మండల పరిధిలోని పుల్చర్లకుంటతండ గ్రామ పంచాయతీ పరిధిలోని కరణంకుంట తండాలో నూతనంగా వేసిన బోరులో మోటరు భిగించి ప్రారంభించారు. మంగళవారం తండా పెద్దలతో కలిసి సర్పంచ్ విస్లావత్ రాజు నాయక్ ప్రారంభ పూజలు చేసి మోటరును స్వీచ్ ఆన్ చేశారు. గ్రామంలో చాలా రోజులుగా త్రాగు నీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న తండ ప్రజల సమస్యలను ఎన్నికల సమయంలో ప్రజలు విన్నవించగా తాను గెలిచిన తరువాత తప్పనిసరిగా సమస్యను పరిష్కరిస్తానని హామీఇచ్చి మాటను నెరవేర్చుకున్నారు. మాట నిలబెట్టుకున్న సర్పంచ్ రాజునాయక్‌ను ప్రజలు అభినందిస్తున్నారు. గ్రామ అభివృద్ధికి విడతల వారిగా కృషి చేస్తానని, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరన్న సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ గణేష్, పంచాయతీ కార్యదర్శి ప్రమోద్, వార్డు సబ్యులు రమేష్, నరేష్, శ్రీను, కవిత రవీందర్, సంతోష్, దిలీప్, పాండు, గ్రామస్థులు ర మేష్, సురేష్, వీరేష్, గణస్త్రష్, బద్రు, చంద, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# జాగృతి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



కొందుర్గు, మేజర్‌న్యూస్(జనవరి 13): మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనర్సింహ్మాస్వామి దేవాలయం ఆవరణలో మంగళవారం జాగృతి ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. తెలంగాణ జాగృతి మైనార్టీ రాష్ట్ర కన్వీనర్ ఎండి ముస్తఫా సహకారంతో ముగ్గుల పోటీలను ఏర్పాటు చేశారు. మహిళలు వేసిన రంగవల్లులను న్యాయనిర్ణేతలు పరిశీలించి, విజేతలను ఎంపికచేశారు. ప్రథమ బహుమతిని టి శ్వేత, ద్వితీయ బహుమతిని ఎం మానుష, తృతీయ బహుమతిని సి అనూష, చతుర్ధ బహుమతిని జె సంధ్యలు గెలుచుకున్నారు. విజేతలకు ముస్తఫా బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో 5వ వార్డు సభ్యురాలు సునిత జంగయ్య, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కన్నులపండువగా ఎల్లమ్మ బోనాలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 13) : చేవెళ్ల పట్టణ కేంద్రంలో ప్రతియేటా మకర సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించే ఎల్లమ్మ తల్లి బోనాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలను తయారు చేసి డప్పుల దరువులు, పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలతో ఊరేగింపు చేపట్టారు. భక్తిశ్రద్ధలతో మహిళలు ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పట్టణ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. చేవెళ్ల మాజీ జడ్పీటీసీ మర్పల్లి మాలతీకృష్ణారెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజాఆగిరెడ్డి, పామెన మాజీ సర్పంచ్ దావల్గారి గోపాల్‌రెడ్డి పలువురు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు, యువకులు, భక్తులు ఉన్నారు.

# తాండూరు ప్రాంతం ప్రజలకు భోగి,సంక్రాంతి,కనుమ శుభాకాంక్షలు

▶▶ ప్రతి ఒక్కరు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలి ▶▶ సకల సిరిసంపదలకు ఈ పండుగ నిలువెత్తు నిదర్శనం ▶▶ తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



తాండూరు, మేజర్ న్యూస్(జనవరి 13):తాండూరు నియోజకవర్గం ప్రాంతం ప్రజలు భోగి, సంక్రాంతి, కనుమ పండగను ఆనందోత్సవం తో జరుపుకోవాలని,ఈ పండుగ సకల సిరిసంపదలకు నిలువెత్తు నిదర్శనం అని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రతినిధులు ఎమ్మెల్యే పేరుతో మంగళవారం సాయంత్రం ఒక ప్రకటన విడుదల చేశారు.తెలంగాణ ప్రాంతం ప్రజలు ఈ సంక్రాంతి పండుగను మూడు రోజుల పాటు ఎంతో ఆనందోత్సాహం తో జరుపుకుంటారు అని,తాండూరు ప్రాంతంలో కూడా ఈ పండుగను ఎంతో అంగరంగ వైభవంగా జరుపుకోవడం ఆన వాయితీగా వస్తుందని ఆయన గుర్తుచేశారు. కష్టాలను దహించే భోగి మంటలు,పంటలు ఇంటి గడపనా చేరే తరణంలో సకల సిరి సంపదలు,ఆయుషారోగ్యాలు అందించేలా ఈ సంక్రాంతి సాగాలని ఆయన పేర్కొన్నారు.ప్రతి ఒక్కరు ఈ పండుగను సుకసంతోషంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు ప్రాంతం ప్రజలకు అభివృద్ధి బాటలో నడిపించడానికి ఈ నియోజకవర్గానికి సంక్రాంతి పండుగ ముందే వివిధ అభివృద్ధి పనుల కోసం పెద్ద ఎత్తున నిధులు మంజూరు అయ్యాయని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.ఇదే తరహాలో మునుముందు తాండూరు టౌన్ తోపాటు నియోజకవర్గం లోని వివిధ మండలాల్లోని అన్ని గ్రామాలకు పెద్ద ఎత్తున నిధులు రానున్నట్లు ఆయన వెల్లడించారు.

# కీసరలో మొదలైన సంక్రాంత్రి శోభ...

▶▶ వీదంత రంగురంగుల ముగ్గులు ▶▶ మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు గుర్రం శ్రీధర్ రెడ్డి





కీసర,మేజర్ న్యూస్,(జనవరి 13):నింగిలోని చుక్కలన్ని నేలపై వాలినట్లు, రంగుల హరివిల్లు భువిపై చేరినట్లు, ముగ్గులను చక్కగా వేసి రంగు రంగులతో అందంగా తీర్చిదిద్దిన ముగ్గులతో ముందుగానే కీసర డివిజన్ -1 కీసర గ్రామంలో సంక్రాంతి శోభ సంతరించుకుంది. మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి ఆదేశాల మేరకు కీసర సర్కిల్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుర్రం శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. గ్రామంలోని మహిళలు, యువతులు ఉత్సాహంగా ముగ్గుల పోటీల్లో పాల్గొని ముచ్చటగా ముగ్గులు వేశారు. కీసర సర్కిల్ కార్యాలయం నుండి మార్కెట్ రోడ్డు వరకు జరిగిన ముగ్గుల పోటీలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని రంగురంగుల ముగ్గులతో వీదంత రంగుల మాయం చేశారు.

★మొదటి బహుమతికి 10వేలు...

సంక్రాంతి సంబరాల్లో భాగంగా కీసరలో జరిగిన ముగ్గుల పోటీలో 150 మంది వరకు మహిళలు పాల్గొన్నారు. బిఆర్ఎస్ కీసర గ్రామ అధ్యక్షులు చినింగని బాల్ రాజ్ ఆర్గనైజర్ గా జరిగిన ముగ్గుల పోటీలో మొదటి బహుమతిగా సిహెచ్ పావని 10వేలు, రెండో బహుమతిగా జయంతికి 5వేలు, మూడో బహుమతిగా కె ఝాన్సీ 2500, నాలుగో బహుమతిగా పి లావణ్య 1500, ఐదో బహుమతిగా పి సాయి చందన 1000 చొప్పున గుర్రం శ్రీధర్ రెడ్డి గెలుపొందిన వారికి అందజేశారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వసంత, కీసర గ్రామ మాజీ సర్పంచ్ నాయకపు మాధురి వెంకటేష్, ఖంఅఖి మాజీ చైర్మన్ రామిడి ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు గుర్రం మల్లారెడ్డి, బిఆర్ఎస్ మండల యువత అధ్యక్షులు తటాకం భాను శర్మ, బిఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షులు గోరంటి ప్రవీణ్, బిఆర్ఎస్ మండల యువత ఉపాధ్యక్షులు మిట్టపల్లి రాఘువేందర్ గౌడ్, బిఆర్ఎస్ గ్రామ సోషల్ మీడియా అధ్యక్షులు మెట్టు సతీష్ యాదవ్, , ప్రధాన కార్యదర్శి రాగుల గణేష్, యువత అధ్యక్షులు మెట్టు పరమేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన మహేష్, డీజే వెంకట్, నర్సింగ్, భరత్, చింటూ మరియు గ్రామ మహిళలు కలిసి విజయవంతం చేశారు.

# ఉత్సాహంగా రంగవల్లి ముగ్గుల పోటీలు

## విజేతలకు బహుమతులు ప్రధానం



కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 13): సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని రంగవల్లి ముగ్గుల పోటీలు నిర్వహించారు. కొడంగల్ పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి వేంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలో మంగళవారం నిర్వహించిన ముగ్గుల పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో 42 మంది పాల్గొనగా అందులో మొదటి బహుమతి సుజాత, అపూర్వ, ద్వితీయ బహుమతి బోయిని సరిత, స్వప్న, తృతీయ బహుమతి సౌజన్య, సరిత గెలుపొందారు. ఆలయ ధర్మకర్తలు, నందారం కుటుంబ సభ్యులు ఎన్.ప్రశాంత్, ఎస్సై జీవి.సత్యనారాయణ, మురారి వశిష్ట విజేతలకు బహుమతులు అందించారు. ముగ్గుల పోటీల్లో న్యాయ నిర్ణేతలుగా రాష్ట్రపతి అవార్డు గ్రహిత, విశాంత డ్రాయింగ్ మాస్టర్ బస్‌లింగప్ప, నగేశ్, చంద్రప్ప వ్యవహరించారు.



# ఘనంగా జాతీయ రోడ్డు రహదారి మాసోత్సవాలు....



దౌల్తాబాద్, మేజర్ న్యూస్(జనవరి 13):మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎస్ఐ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు రహదారి మసోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ మరియు సర్పంచ్ బత్తుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రజలు రోడ్డుపై వెళ్లేటప్పుడు హెల్మెట్ ధరించాలని,రోడ్డుపై అతివేగం ప్రాణాలకే ప్రమాదామని అన్నారు. కాబట్టి రోడ్లపై వాహనాలు నడిపించేటప్పుడు తమ కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని జాగ్రత్తగా వాహనాలు నడపాలని తెలిపారు.అనంతరం ప్రజలచే ఎస్ఐ ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ నర్సింగ్ బాన్, పోలీస్ సిబ్బంది శివకుమార్,వార్డ్ సభ్యులు సూరారం సాయిలు,ప్రజలు,వాహనాదారులు,తదితరులు పాల్గొన్నారు.

# నిజాన్ని నిర్భయంగా రాసే ఏకైక దినపత్రిక సూర్య....

★కుల్కచర్లలో నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 13):నిజాన్ని నిర్భయంగా రాసే ఏకైక పత్రిక నేటి దినపత్రిక సూర్య అని రాష్ట్ర యువ నాయకుడు రిత్విక్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పత్రికలని, ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు చేరవేయడంలో పత్రికల పాత్ర కీలకమని అన్నారు. నేటి సమాజంలో పత్రికల పాత్ర కీలకమైందని, వీటికి స్వేచ్ఛ ముఖ్యమన్నారు. ఎవరికి భయపడకుండా నిర్భయంగా నిస్సంకోచంగా వార్తలు రాసి నిజ నిజాలను నిగ్గ తీర్చాల్సిన అవసరం పాత్రికలపై ఉందన్నారు. వార్తల సేకరణలో ముందుంటూ నిత్యం ప్రజలకు అన్ని విషయాలను వేగంగా చేరవేస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ సమాజ శ్రేయస్సు కోరి వివిధ విభిన్న కథనాలను ప్రచురిస్తూ ప్రతి ఒక్కరిలో సామాజిక స్పృహను కలిగించేలా కృషి చేస్తూ సమ సమాజ నిర్మాణానికి పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, మాజీ జడ్పిటిసి రాందాస్ నాయక్, మాజీ ఎంపీపీ అంజీలయ్య గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బృంగి హరికృష్ణ, జిల్లా యువ నాయకులు కుమ్మరి స్వామి, మాజీ మండల అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్, మండల నాయకులు జోగు వెంకటయ్య గౌడ్, రాంలాల్, తమ్మలి రామచంద్రయ్య, భరత్ రెడ్డి, మోత్కూర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పండుగల సందేశంతో సామాజిక ఐక్యత మరింత బలపడాలి..

★కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస రెడ్డి



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 13) : భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగలు సమాజంలో ఆనందం, ఐక్యతను పంచాలని పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస రెడ్డి అన్నారు. పండుగల సందర్భంగా ఆయన పోచారం డివిజన్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు సంప్రదాయాలకు ప్రతీకలైన ఈ పండుగలు తరతరాల అనుబంధాన్ని గుర్తుచేస్తాయని ఆయన పేర్కొన్నారు. భోగి పాత ఆలోచనలను తొలగించి కొత్త ఆశయాలకు నాంది పలుకుతుందని, మకర సంక్రాంతి రైతుల శ్రమకు గౌరవ సూచకంగా జరుపుకునే పర్వదినమని అన్నారు. కనుమ పశుసంపద ప్రాధాన్యతను చాటే ప్రత్యేక పండుగగా భావించాలన్నారు. ఈ మూడు పండుగలు కుటుంబాలు, గ్రామాల మధ్య అనుబంధాన్ని మరింత బలపరుస్తాయని తెలిపారు. ప్రజలందరూ పండుగలను సాదాసీదాగా, ఆనందంగా జరుపుకుంటూ పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. యువత సమాజాభివృద్ధికి తోడ్పడేలా మంచి విలువలు అలవరుచుకోవాలని సూచించారు. డివిజన్ ప్రజలందరికీ ఆరోగ్యం, శాంతి, సౌభాగ్యం కలగాలని ఆకాంక్షించారు.

# ఎస్బీఐ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకాల అవగాహన కార్యక్రమం...



దౌల్తాబాద్,మేజర్ న్యూస్(జనవరి 13):మండల కేంద్రంలో సీఎఫ్ఎల్ సెంటర్ ఎస్బీఐ ఆధ్వర్యంలో పొదుపు మరియు బడ్జెట్ గురించి అదేవిధంగా సోషల్ సెక్యూరిటీ స్కీమ్స్ గురించి మరియు డేఫ్ అకౌంట్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బత్తుల శ్రీనివాస్ రెడ్డి ,వార్డ్ జంగం వీరన్న,ఉప సర్పంచ్ సావిత్రమ్మ ఆశప్ప,వార్డ్ సభ్యులు మరియు సిసి జయమ్మ ,వివోఏ గోపాల్, సిఎఫ్ఎల్ సిబ్బంది రామాంజనేయులు ,నరసింహులు, చందు తదితరులు పాల్గొన్నారు.

# పండుగలు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలవాలి



### రాష్ట్ర హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు కొండ విజయ్ కుమార్

షాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 13) పండుగలు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలవాలని రాష్ట్ర హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు కొండ విజయ్ కుమార్ అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్, హెూఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం షాబాద్ మండల స్థాయి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలకు ఆయన నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేడే సంక్రాంతి శోభను తీసుకొచ్చాయని, ఇలాంటి పోటీలు మహిళలప్రతిమను వెలికితీసేందుకు దోహదం చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసాచార్యులు. హెూఫ్ ఫౌండేషన్ సభ్యులు నర్సింహులు, మల్లిఖార్జున్, ప్రదీప్, అశోక్, శ్రీనివాస్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆమనగల్లులో డివిజనల్ కార్యాలయాలు ఏర్పాటు చేస్తే పోటీ చేయం : ఆచారి.

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 13) కల్వకుర్తి ని జిల్లా కేంద్రంగా ప్రకటించి ఆమనగల్లు లో అన్ని డివిజనల్ కార్యాలయాలు ఏర్పాటు చేస్తే రాబోవు మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ తరపున పోటీ చేయమని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి వెల్లడించారు. మంగళవారం పట్టణంలోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కల్వకుర్తిని జిల్లా కేంద్రంతో పాటు, అత్యంత వెనుకబడిన ప్రాంతమైన ఆమనగల్లు ను అభివృద్ధి చేసేందుకు బిజెపి పార్టీ సిద్ధంగా ఉందని అందుకోసం పూర్వపు సమితి అయిన ఆమనగల్లులో ఆర్డీవో, ఎస్ టి ఓ, సబ్ రిజిస్టర్, ఆర్టీవో కార్యాలయాలు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. మునిసిపాలిటీ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 50 కోట్ల రూపాయలు కేటాయిస్తే పట్టణ కేంద్రంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపడితే ఎంతోమంది చిరు వ్యాపారులకు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సొంత నియోజకవర్గమైన కల్వకుర్తి అభివృద్ధి చేసే అవకాశం లభించిందని అందుకోసం ఈ ప్రాంత అభివృద్ధి కోసం సరైన నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు. అందుకోసం నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు. సీఎం నిర్ణయం ప్రకటిస్తే రాబోవు మున్సిపాలిటీ ఎన్నికల్లో బిజెపి పార్టీఅభ్యర్థులను నిలబెట్ట బోమని, ఈ ప్రాంత అభివృద్ధి కోసం తాము ఈ త్యాగానికి సిద్ధమని ఆచారి ప్రకటించారు. సమావేశంలో నాయకులు హరిప్రసాద్, నరసింహ, విక్రం రెడ్డి, గాజుల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు



### మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి

కందుకూరు, మేజర్‌న్యూస్ (జనవరి 13): మాజీ జడ్పీటీసీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొక్క జంగారెడ్డి మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఓ ప్రకటనలో తెలుపుతూ.. సంక్రాంతి పండుగ ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని రైతులు, పాడి పంటలతో తులతూగి ఆయా రంగాలలో వృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగ మన సంప్రదాయాలకు,సంస్కృతికి ప్రతీకని సంతోషం,శ్రేయస్సు తీసుకరావాలని కోరారు. పండుగ ప్రతి ఒక్కరి కుటుంబాలలో ఆనందం నింపాలని, సుఖ సంతోషాలతో నిండిన జీవితం గడపాలని ఆనయ ఆకాంక్షించారు.

# గృహాజ్యోతి కార్డులను లబ్దిదారులు తీసుకొవాలి



కొందుర్గు, మేజర్‌న్యూస్(జనవరి 13): గృహాజ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను పొందుతున్న లబ్దిదారులు (వినియోగదారులు) గృహాజ్యోతి కార్డులను తీసుకోవాలని కొందుర్గు లైన్‌మెన్ రామలింగం తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం లైన్‌మెన్ రామలింగం ఇంటింటికి తిరిగి గృహాజ్యోతి కార్డులను వినియోగదారులకు అందజేశారు. మిగిలిన వారు బుధవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ కార్యాలయానికి వచ్చి గృహాజ్యోతి కార్డులను తీసుకోవాలని ఆయన కోరారు.

# క్రీడలతో శారీరక ధారుఢ్యం పెరుగుతుంది : ఎస్సై రవీందర్ నాయక్



కొందుర్గు, మేజర్‌న్యూస్(జనవరి 13): క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధారుఢ్యం పెరుగుతుందని కొందుర్గు ఎస్సై రవీందర్ నాయక్ అన్నారు. మండల పరిధిలోని శ్రీరంగాపూర్‌లో షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మెన్ సయ్యద్ సాధిక్, షాద్‌నగర్‌శ్రీవినాయక గ్యాస్ ఏజెన్సీ యాజమని భీమిడి అశోక్‌రెడ్డిల సహకారంతో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను మంగళవారం కొందుర్గు ఎస్సై రవీందర్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై రవీందర్ నాయక్ మాట్లాడుతూ క్రీడలతో యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఐక్యత, సహనం అలవడుతాయని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రమేష్, ఉప సర్పంచ్ ముస్తఫా, మాజీ సర్పంచ్‌లు యూసుఫ్, జంగయ్య, పైల్వాన్, రవీందర్ యాదవ్, భజంగరెడ్డి పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

- మాజీ వైస్ ఎంపీపీ ఆనేగౌని సంధ్యాదామోదర్ గౌడ్
- సొంత డబ్బులతో గ్రామ 'సమాఖ్యకు అల్మార అందించిన మాజీ వైస్ ఎంపీపీ



కందుకూరు, మేజర్‌న్యూస్( జనవరి 13): మహిళలు అన్ని రంగాలలో రాణిస్తూ ఆర్థికంగా ఎదగాలని మాజీ వైస్ ఎంపీపీ ఆనేగౌని సంధ్యాదామోదర్ గౌడ్ అన్నారు. మండలంలోని పులిమామిడి గ్రామ మహిళా సమాఖ్యకు సొంత డబ్బులతో అల్మార అందించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ... మహిళా సంఘాలకు బ్యాంకులు అందిస్తున్న ఋణాల ద్వారా వ్యాపార, వ్యవసాయ రంగాలలో రాణిస్తూ ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. గ్రామంలో సామాజిక సేవాకార్యక్రమాలకు ముందుంటానని పేర్కొన్నారు. కార్యక్రమంలో సమాఖ్య కోఆర్డినేటర్, మహిళలు, గ్రామ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మహిళల నైపుణ్యానికి ప్రతీకలు ముగ్గులు

★ సర్పంచ్ ఆలూరి నరేష్, మాజీ బ్రాహ్మణపల్లి జ్యోతిచంద్రశేఖర్



కందుకూరు, మేజర్‌న్యూస్( జనవరి 13): సంక్రాంతి పండగలో తెలుగు ఆడపడుచులు వాకిళ్ల ముందు వేసే ముగ్గులు మహిళల్లోని నైపుణ్యానికి నిదర్శనమని సర్పంచ్ ఆలూరి నరేష్, మాజీ బ్రాహ్మణపల్లి జ్యోతిచంద్రశేఖర్‌లు అన్నారు. మండంలోని మీర్‌ఖాన్‌పేట్‌లో సంక్రాంతి పురస్కరించుకుని ముగ్గులు పోటీలు నిర్వహించారు. అత్యుత్తమ నైపుణ్యంగా ముగ్గులు వేసిన మహిళలకు మొదటి, ద్వితీయ బహుమతులు, పోటీలో పాల్గొన్న వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పంతం మల్లేష్ యాదవ్,వార్డు సభ్యులు కంచల హరీష్,దుబ్బాక సురేష్,పంతం సుగుణమ్మ,కంచల కవిత,బొమ్మరాజుల బలరామ్,కాకి సంధ్య రవి ముదిరాజ్,రవికుప్పల నగేష్, డేరంగుల విజయ వెంకటేష్,ఇరగదిండ్ల నర్సింహ, మహిళలు పాల్గొన్నారు.

### సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి : సర్పంచ్ తిరుగమల్ల సుమలతకృష్ణ



కందుకూరు, మేజర్‌న్యూస్( జనవరి 13): సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగగా సంక్రాంతి పండుగ నిలుస్తుందని సర్పంచ్ తిర్గమల్ల సుమలతకృష్ణ అన్నారు. సంక్రాంతిని పురస్కరించుకుని కందుకూరు మండలం రాచులూరులో ముగ్గుల పోటీలు, కబడ్డీ, క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...సంక్రాంతి అంటే రైతన్నలు తాము పండించిన పంట లక్ష్మీని ఇంటికి తీసుకవచ్చే పండుగ ని, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు,బోగిమంటలు రైతు ఇంట ఆనందం, ఇంటింట సంక్రాంతి వైభోగమని, పండుగను మహిళలు,యువ కులు ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మహిళలు,యువకులు పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసులో నిందితుడికి ఐదేళ్ల జైలు శిక్ష - షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధి

షాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 13) భూ వివాదం నేపథ్యంలో వ్యక్తిపై కత్తితో దాడి చేసిన హత్యాయత్నం కేసులో నిందితుడికి ఐదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.3,51,000/- జరిమానా విధిస్తూ శం××× అదనపు జిల్లా న్యాయస్థానం ఏడిజే చేవెళ్ల కోర్టు తీర్పు వెలువరించింది. షాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... 09-09-2014 తేదీన ఉదయం 08:30 గంటల సమయంలో చిల్కమర్రి నర్సింహా తన వ్యవసాయ భూమి నుండి ఇంటికి వస్తుండగా, మునుపటి భూ వివాదాల కారణంగా మెక్కొండ వెంకటయ్య అతడిని అడ్డగించి హత్య చేయాలనే ఉద్దేశంతో పదునైన కత్తితో దాడి చేశాడు. ఈ ఘటనలో నర్సింహాకు పొట్ట ఎడమ భాగంలో, ఛాతీ మరియు ఎడమ భుజంలో తీవ్ర రక్తస్రావ గాయాలు అయ్యాయి. గాయపడిన వ్యక్తిని 108 అంబులెన్స్ ద్వారా హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఘటనపై షాబాద్ పోలీసులు క్రైమ్ నెంబర్ 125/2014 కింద ఐపీసీ సెక్షన్ 307 ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తు అనంతరం నిందితుడు మెక్కొండ వెంకటయ్య తండ్రి మల్లయ్య, వయస్సు 30 సంవత్సరాలు, వృత్తి వ్యవసాయం, నివాసం బొబ్బిలిగామ గ్రామం, షాబాద్ మండలం, రంగారెడ్డి జిల్లా పై అభియోగాలు రుజువుకావడంతో, కోర్టు అతడిని దోషిగా నిర్ధారించింది. ఈ మేరకు నిందితుడికి ఐదేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.3,51,000/- జరిమానా విధిస్తూ తీర్పు వెలువడిందని పోలీసులు తెలిపారు.

# మల్లారెడ్డి, సీఎంఆర్ కాలేజీలు- హాస్పిటల్ మురుగు నీటితో చెరువు కాలుష్యం

▶▶ మైసమ్మగూడ- సుతారిగూడలో ప్రజారోగ్యానికి తీవ్ర ముప్పు ▶▶ ఎస్టీపీ లేకుండా డ్రైనేజ్ వదులుతున్న సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి ▶▶ మేడ్చల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుధాన్‌కు వినతి




మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 13): గుండ్లపోచంపల్లి డివిజన్ పరిధిలోని మైసమ్మగూడ గ్రామంలో చెరువు నీరు తీవ్రంగా కలుషితమవుతుండటంతో తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు డిమాండ్ చేశారు. మైసమ్మగూడలోని మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ, హాస్టల్‌తో పాటు సుతారిగూడలోని సీఎంఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ మరియు సీఎంఆర్ హాస్పిటల్ నుంచి వెలువడుతున్న వ్యర్థ నీటిని ఎలాంటి శుద్ధి ప్రక్రియ లేకుండా నేరుగా చెరువులోకి వదులుతున్నారని ఆరోపించారు. ఈ అంశంపై గుండ్లపోచంపల్లి డివిజన్ ఆధ్వర్యంలో మేడ్చల్ సర్కిల్ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ సుదాన్ష్ ను కలిసి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఆయా కాలేజీలు, హాస్పిటల్‌లో ఎస్టీపీ ప్లాంట్లు ఏర్పాటు చేయకుండా డ్రైనేజ్ మురుగు నీటిని చెరువులోకి విడుదల చేస్తున్న విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీని వల్ల మైసమ్మగూడ, సుతారిగూడ గ్రామాల్లోని చెరువులు పూర్తిగా కలుషితమై తీవ్రమైన దుర్గంధం వ్యాపిస్తోందని తెలిపారు. కలుషిత నీరు భూగర్భ జలాల్లోకి చేరడంతో తాగునీటిలో కూడా అదే నీరు వస్తోందని, ఫలితంగా గ్రామ ప్రజలు అనేక రకాల అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజ్ నీరు నిల్వ ఉండటంతో దోమలు, గుర్రం డెక్క విపరీతంగా పెరిగి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు వ్యాపిస్తున్నాయని పేర్కొన్నారు. అంతేకాక చెరువు నీటిని తాగుతున్న చేపలు, పక్షులు, జంతువులు కూడా అనారోగ్యానికి గురవుతున్నాయని తెలిపారు. ఈ సమస్యపై తక్షణమే స్పందించి డ్రైనేజ్ మురుగు నీటిని చెరువులోకి వదలకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే సంబంధిత సంస్థలపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిప్యూటీ కమిషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమం గుండ్లపోచంపల్లి డివిజన్ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఇందులో ఓపిసిఎల్ ఛైర్మన్ రవి ముదిరాజ్, మాజీ సర్పంచులు కందాడి నరేందర్ రెడ్డి, సురేందర్ ముదిరాజ్, సాకారబోయిన మల్లేష్ ముదిరాజ్ (వర్కింగ్ ప్రెసిడెంట్), రాజేందర్, చిల్ల వెంకటేశ్, సాయిపేట మల్లేష్, వినోద్, కావలి భాస్కర్, కుండ భాను, మాధవ్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీకాంత్ ముదిరాజ్, శివ ముదిరాజ్, కిషన్, సాయికుమార్, హర్షత్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

# సంప్రదాయానికి శోభ - మహిళల ప్రతిభకు గుర్తింపు

▶▶ గుండ్లపోచంపల్లిలో సంక్రాంతి ముగ్గుల పోటీలు ▶▶ గెలుపొందిన వారికి బహుమతులు అందించిన మాజీ కౌన్సిలర్ సాయిపేట శ్రీనివాస్

మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 13): గుండ్లపోచంపల్లి 299 డివిజన్‌లో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ సాయిపేట శ్రీనివాస్ మరియు మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జంగిటి మమత ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సాయిపేట శ్రీనివాస్ మాట్లాడుతూ, సంక్రాంతి మహిళలు అత్యంత ఆనందంగా జరుపుకునే సంప్రదాయ పండుగ అని అన్నారు. మహిళల్లో దాగి ఉన్న కళాత్మక ప్రతిభను వెలికి తీసేందుకు ముగ్గుల పోటీలు చక్కటి వేదికగా నిలుస్తాయని, ప్రతి సంవత్సరం గుండ్లపోచంపల్లిలో ఈ పోటీలను నిరంతరంగా నిర్వహిస్తామని తెలిపారు. మహిళలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ముగ్గుల పోటీలో ప్రతిభ కనబరిచిన మహిళలకు మాజీ కౌన్సిలర్ సాయిపేట శ్రీనివాస్ చేతులమీదుగా బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో మౌనిక మొదటి బహుమతి, శిరీష ద్వితీయ బహుమతి, భాగ్య తృతీయ బహుమతి గెలుచుకున్నారు. పోటీల్లో పాల్గొన్న మహిళలందరికీ ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరిగింది. బహుమతి ప్రదాన కార్యక్రమంలో గుండ్లపోచంపల్లి మాజీ సర్పంచ్ బండారి నరేందర్ మహిళలను అభినందిస్తూ, మహిళల ప్రతిభను ప్రోత్సహించే ఇలాంటి కార్యక్రమాలు సామాజిక ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ



పులిగిల్ల రాజేశ్వర్, ఏ బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటికాయల కోమలత, మాజీ ఉపసర్పంచ్ చిల్ల వెంకటేష్, సాయిపేట మల్లేష్, కృష్ణారెడ్డి, కావలి భాస్కర్, గుండ్లపోచంపల్లి 299 డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుండ భానుచందర్, మలిగే కిషన్, షబ్బీర్, చిల్ల సాయికుమార్, అబ్రర్ ఖాన్, వడ్డే ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున మహిళలు హాజరై సంక్రాంతి సంబరాలను మరింత రంగులమయం చేశారు.

# దేవరయాంజాల్‌లో గోదాదేవి కళ్యాణ మహోత్సవం

▶▶ శ్రీ సీతారామ స్వామి దేవాలయంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహణ ▶▶ అన్నప్రసాదంతో భక్తుల సేవ - విశేషంగా పాల్గొన్న ప్రముఖులు



శామిర్ పేట, మేజర్ న్యూస్(జనవరి 13): గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దేవరయాంజాల్ గ్రామంలో ఉన్న శ్రీ సీతారామ స్వామి దేవాలయంలో గోదాదేవి కళ్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. వేదమంత్రాల నడుమ, శాస్త్రోక్త పద్ధతిలో గోదాదేవి కళ్యాణం కన్నుల పండువగా సాగింది. ఈ పవిత్ర కార్యక్రమాన్ని దేవాలయ చైర్మన్ పేండం లక్ష్మి నారాయణ దంపతులు, ధర్మకర్త గుడిసెని హరికృష్ణ దంపతులు, సింగిరెడ్డి మహిపాల్ రెడ్డి దంపతులు భక్తిపూర్వకంగా నిర్వహించారు. కళ్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. కళ్యాణ మహోత్సవానంతరం భక్తుల కోసం అన్నప్రసాద కార్యక్రమాన్ని సింగిరెడ్డి మహిపాల్ రెడ్డి దంపతులు ఏర్పాటు చేశారు. పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అదేవిధంగా పీసరి వేణుగోపాల్ రెడ్డి దంపతులు మున్సిపల్ సిబ్బందికి దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించి సేవాభావాన్ని చాటారు. ఈ కార్యక్రమం భక్తుల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ వేడుకల్లో టిపీసీసీ ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి, జిల్లా ఆర్టీఏ సభ్యుడు, దేవాలయ ధర్మకర్తలు ఎల్లెంకి భారతి, వలందాస్ మురళి గౌడ్, నానిగళ్ల హరి గోపాల్, మాజీ చైర్మన్ దాసరి గోపాల్ రెడ్డి, మాజీ ధర్మకర్త పట్నం నర్సింహా రెడ్డి తదితర ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని మరింత వైభవంగా నిలిపారు.

# క్రీడలు శారీరక ధారుఢ్యం, మానసికోల్లాసానికి దోహదం



బొంరాస్‌పేట్, మేజర్‌న్యూస్ (జనవరి 13): క్రీడలు శారీరక ధారుఢ్యంతోపాటు మానసికోల్లాసం, స్నేహసంబంధాలకు దోహదపడతాయని ప్రజాప్రతినిధులు అన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని బొంరాస్‌పేట్ మండలంలోని కొత్తూర్ గ్రామంలో సర్పంచ్ భర్త లక్ష్మప్ప, పంచాయతీ కార్యదర్శి మహేశ్వరి, మాజీ సర్పంచ్ మహేందర్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. క్రీడల్లో గెలుపోటములు సహజమేనని, ఓడిపోయిన వారు నిరుత్సాహపడకుండా మళ్లీ గెలిచేందుకు కృషి చేయాలన్నారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భీమ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బాలప్ప, చంద్రప్ప, మాజీ ఉప సర్పంచ్ చందు, వార్డు సభ్యులు రాజేశ్, చిన్నయ్య, ప్రసాద్ స్వామి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గృహజ్యోతి పథకం అమలుతీరును పరిశీలించిన ఎస్ఈ రవిప్రసాద్



బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (జనవరి 13): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గృహజ్యోతి అమలు తీరును విద్యుత్ శాఖ జిల్లా ఎస్ఈ రవిప్రసాద్ పరిశీలించారు. మంగళవారం బొంరాస్‌పేట్ మండల కేంద్రంలో లబ్ధిదారులతో మాట్లాడుతూ పథకం అమలు గురించి అడిగి తెలుసుకున్నారు. 200 వరకు ఉచిత విద్యుత్ సరఫరా గురించి లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. లబ్ధిదారులు గృహజ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు ప్రొసిడింగ్‌లు అందించారు. ఈ కార్యక్రమంలో ఏడీ రంగారెడ్డి, ఏఈ నాగరాజు, విద్యుత్ సిబ్బంది వెంకటయ్య, గోపాల్ ఉన్నారు.

## సంక్రాంతి పండుగలు ప్రజలకు సుఖసంతోషాలు అందించాలి : మెట్టు బాల్ రెడ్డి



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 13) : పోచారం మున్సిపాలిటీ పరిధిలోని సంస్కృతి టౌన్‌షిప్ శ్రీగిరి వెంకటేశ్వర స్వామి ఆలయం అధ్యక్షుడు, పోచారం మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగల సందర్భంగా పోచారం డివిజన్ ప్రజలకు, సంస్కృతి టౌన్‌షిప్ వాసులకు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు ప్రజల జీవన సంస్కృతిని ప్రతిబింబించే ఈ పండుగలు తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు. భోగి పండుగ పాతదాన్ని వీడించి కొత్త ఆలోచనలకు నాంది పలుకుతుందని, మకర సంక్రాంతి రైతుల శ్రమకు గౌరవం తెలిపే గొప్ప పర్వదినమని అన్నారు. కనుమ పశుసంపద ప్రాధాన్యతను గుర్తుచేసే ప్రత్యేక పండుగగా భావించాలన్నారు. ఈ మూడు పండుగలు కుటుంబాలు, సమాజం మధ్య అనుబంధాన్ని మరింత బలపరుస్తాయని తెలిపారు.

ప్రజలందరూ పండుగలను సంప్రదాయబద్ధంగా, సాదాసీదాగా ఆనందంగా జరుపుకుంటూ భక్తి భావంతో ఆలయ దర్శనాలు చేసుకోవాలని సూచించారు. అలాగే పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. పోచారం డివిజన్ ప్రజలందరికీ, సంస్కృతి టౌన్‌షిప్ వాసులకు ఆరోగ్యం, శాంతి, సౌభాగ్యం కలగాలని ఆకాంక్షిస్తూ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



# వికారాబాద్ మున్సిపల్‌పై బీఆర్ఎస్ జెండా ఎగురవేయాలి

## మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

వికారాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 13)ః

వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో వికారాబాద్‌లో బీఆర్ఎస్ జెండా ఎగరవేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సభితా ఇంద్రారెడ్డి అన్నారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే డా. మెతుకు ఆనంద్ ఆధ్వర్యంలో వికారాబాద్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఎన్నికల ప్రచారాస్త్రాల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6గ్యారెంటీల అమలు పూర్తిగా విఫలం అయిందనే విషయంతో పాటు.. ఆయా వార్డుల్లో ఉన్న సమస్యల మీద ప్రత్యేక ద్రుష్టి పెట్టాలన్నారు. రేవంత్ రెడ్డి ఎల్లప్పుడూ కేసీఆర్ ఆనవాళ్లు తీసేసే పనిలో మాత్రమే ఉంటాడని ఒకప్పుడు మనం రంగారెడ్డి జిల్లాలో ఉన్నప్పుడు కలెక్టర్ కార్యాలయంలో ఉండే ప్రతి పనికి హైదరాబాద్ కు వెళ్లి పడిగాపులు పడాల్సిన అవసరం ఉండేదన్నారు. కేసీఆర్ వల్లే వికారాబాద్ జిల్లా ఏర్పడింది అనే అక్కసుతో ఆయన ఆనవాళ్లు లేకుండా చెయ్యటానికి వికారాబాద్ జిల్లాను తీసెయ్యాలి అని రేవంత్ రెడ్డి కుట్ర పన్నుతున్నాడని తెలిపారు. వికారాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి బలాన్ని అందించే నాయకులు మాత్రమే ప్రస్తుతం పార్టీలో ఉన్నారని ఇప్పుడు గతంలో కంటే ఎక్కువ సీట్లు గెలువాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఈడబ్ల్యుఐడిసి మాజీ చైర్మన్ నాగేందర్ గౌడ్, బిసి కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్, వికారాబాద్ పట్టణ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# గురుకులాల్లో చదువు – పేద విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు అవకాశం

▶▶ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్–2026కు ఈ నెల 21 వరకు దరఖాస్తులు ▶▶ అర్హులైన విద్యార్థులు తప్పక వినియోగించుకోవాలి: కలెక్టర్ మను చౌదరి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి, 13): తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు జనరల్ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ప్రవేశాల కోసం నిర్వహించే కామన్ ఎంట్రెన్స్ టెస్ట్?2026కు సంబంధించి ఈ నెల 21 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలి నేని మను చౌదరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురుకుల పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు వసతి, భోజనం, పుస్తకాలు, యూనిఫాం వంటి అన్ని సౌకర్యాలు ప్రభుత్వమే ఉచితంగా అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పేద, ప్రతిభావంతులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు కేవలం ఆన్‌లైన్ ద్వారానే దరఖాస్తు చేసుకోవాలని, ఇందుకోసం https://tgcet.cgg.gov.in, https://tgswreis.telangana.gov.in, https://tgtwgurukulam.telangana.gov.in వెబ్‌సైట్లను ఉపయోగించాలని కలెక్టర్ తెలిపారు. ఆఫ్‌లైన్ దరఖాస్తులకు అవకాశం లేదని స్పష్టం చేశారు. ఈ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్?2026ను ఫిబ్రవరి 22న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష ద్వారా ప్రతిభ ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేసి గురుకులాల్లో ప్రవేశాలు కల్పిస్తారని వివరించారు.దరఖాస్తు చేసుకునే సమయంలో కుల ధ్రువపత్రం, ఆదాయ ధ్రువపత్రం, ఆధార్ కార్డు, జనన ధ్రువపత్రం, ఫోటో, స్టడీ మరియు కండక్ట్ సర్టిఫికెట్లు తప్పనిసరిగా సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. వివరాలు సరిగా నమోదు చేయాలని, పొరపాట్లు జరిగితే దరఖాస్తు తిరస్కరణకు గురయ్యే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. దరఖాస్తు ప్రక్రియలో ఏవైనా సందేహాలు లేదా సాంకేతిక సమస్యలు ఎదురైతే TGSWREIS–040 23391598, MJPTBCWREIS–040 23328266,TGTWREIS–8333800221, TGREIS–040 24734899 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.గడువు ముగిసిన తర్వాత దరఖాస్తులు స్వీకరించబోమని, కావున అర్హులైన విద్యార్థులు ఆలస్యం చేయకుండా ఈ నెల 21లోపు దరఖాస్తు పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ మను చౌదరి స్పష్టం చేశారు.

## మృతురాలి కుంటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే...



ఫరూఖ్ నగర్,మేజర్‌న్యూస్( జనవరి 13 ) :తన దగ్గరి బంధువు అయిన ఎల్లంపల్లి గ్రామానికి చెందిన కానుగుల బాలమణి ఆకస్మికంగా మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్యాదవ్ గ్రామానికి చేరుకుని ఆమే బౌతిక కాయాన్ని సందర్శించి నివాళ్లర్పించారు. బాలమణి మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బాలమణి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో , ఈట గణేష్, మండల పార్టీ అధ్యక్షుడు సబావత్ లక్ష్మణ్‌నాయక్, చందునాయక్, సంజీవ్, గూళ్లే కృష్ణయ్య, గున్న భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో సోదర భావం పెంపొందించుకోవాలి : సర్పంచ్ మండల కృష్ణ

## కొత్తూర్ ప్రిమియర్ లీగ్–6ను ప్రారంభించిన సర్పంచ్, నాయకులు






కందుకూరు, మేజర్‌న్యూస్( జనవరి 13): క్రీడలతో సోదరభావం పెంపొందించుకోవాలని సర్పంచ్ మండల కృష్ణ తెలిపారు. మండలంలోని కొత్తూరులో సంక్రాంతిని పండగను పురస్కరించుకుని కేపీఎల్ సీజన్–6 ను సర్పంచ్,ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలతో కలిసి ప్రారంభించారు. గత ఆరు సంవత్సరాలు కలిసిమెలసి క్రీడలను నిర్వహిస్తూ విజయవంతంగా కొనసాగిస్తున్నారని, ఈ ఏడాది ఐకమత్యంతో క్రీడాస్ఫూర్తిని కొనసాగించాలని సర్పంచ్ సూచించారు.ఆటలలో గెలుపోటములు సహజమని గ్రామీణ ప్రాంతంలో క్రీడలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ మాజీ డైరెక్టర్ పొట్టి ఆనంద్, మాజీ సర్పంచ్ బండి నర్సింహ, గ్రామ పెద్దలు కర్నాటి బాబుగౌడ్,సామాజిక గ్రంథాలయ కమిటీ చైర్మన్ టి.శ్రీనివాస్ గౌడ్, ఏ.యాదగిరిగౌడ్,ఎం.సుదర్శన్,ఎల్.నర్సింగ్‌రావు,మీగడ యాదగిరి, కాకర్ల బద్రినాథ్, పాశం శ్రీను, ఆర్గనైజర్ లకుమల్ల కుమార్, ఉపసర్పంచ్ రవికుమార్‌రెడ్డి, వార్డు సభ్యులు బొక్క శేఖర్‌రెడ్డి,కెప్టెన్లు లకుమల్ల రవీందర్,పి.శ్రీనివాస్, కర్నాటి నాగేష్, కర్నాటి ప్రవీణ్,కర్నాటి రాకేష్, ఏముల మహేష్, యువకులు, పెద్దలు పాల్గొన్నారు.

### యువత క్రీడల్లో రాణించాలి... బీఆర్ఎస్ యువ నేత మురళీకృష్ణ యాదవ్

# కందివనం ప్రీమియర్ లీగ్ ప్రారంభం



ఫరూఖ్‌నగర్,మేజర్‌న్యూస్( జనవరి 13 ):గ్రామీణ ప్రాంత యువకుల్లో ఎంతో క్రీడా నైపున్యాన్ని కలిగి ఉంటారని, ఇలాంటి వేధికల్లో తమ ప్రతిభను కనబరిచి ఉన్నత స్థాయిలో రాణించాలని బీఆర్ఎస్ యువనేత వై.మురళీకృష్ణయాదవ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కందివనం గ్రామంలో ఏర్పాటు చేసిన క్రికెట్ ప్రీమియర్ లీగ్ ప్రాంభోత్సవానికి ముఖ్య అతిథిగా హజరై టోర్నీని ప్రారంభించారు. ఈ సంధర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకుని స్నేహపూరిత వాతావరణంలో ఆటలు సాగాలని, ప్రతి క్రీడాకారులడు క్రీడా స్పూర్తిని పెంపొందించేలా వ్యవహరించాలని అన్నారు. గెలుపు ఓటమి సహజం అని ఓటమిని గెలుపుకు నాంధిగా మార్చుకొని మునుముందు విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సబావత్ లక్ష్మన్‌నాయక్, సర్పంచులు జెమిని అమృనాయక్, చందునాయక్, నరేష్, బుగ్గ కృష్ణ, మాజీ సర్పంచ్ శివజ్యోతి, నాయకులు, శంక రయ్య, శివశంకర్, యాదగిరి, రాము, గోపాల్, లక్ష్మన్, బాలకృష్ణ, రాము, సత్యనారాయణ, నర్సింలు, అడివయ్య, అశోక్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# గుండ్లపోచంపల్లి డివిజన్ సమస్యలపై డిప్యూటీ కమిషనర్‌కు వినతి



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 13)ః గుండ్లపోచంపల్లి డివిజన్ పరిధిలోని పలు ప్రజా సమస్యలపై మేడ్చల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుదాన్ష్ ను తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ అధికార ప్రతినిధి, మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గరిసెల సురేందర్ ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి చర్చించారు. ఈ సందర్భంగా గుండ్లపోచంపల్లి డివిజన్‌లో నెలకొన్న పలు సమస్యలను ఆయన డిప్యూటీ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా గౌడవల్లి, గుండ్లపోచంపల్లి ప్రాంతాల్లో నీటి బిల్లుల విషయంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. డివిజన్‌లో మౌలిక సదుపాయాల సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో మేడ్చల్ జిల్లా ఓబీసీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గువ్వ రవి ముదిరాజ్, గౌడవల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్ వినోద్ గౌడ్తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.ప్రజా సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించాలని నాయకులు ఈ సందర్భంగా అధికారులను కోరారు.

## పతంగుల వేడుకలో రాజు




జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి13):సంక్రాంతి పండుగ సందర్భంగా ఓల్డ్ సిటీ చార్మినార్ వద్ద పతంగుల ఉత్సవాలలో పాల్గొన్న సామాజిక సంఘకర్త ఘనాటే రాజు. ఈ సందర్భంగా పలువురితో కలసి పతంగులు ఎగరవేసి సందడి చేశారు. సంక్రాంతి పండుగ వేళ పతంగులు ఎగరవేసే యువకులు చైనా మాంజ వాడకుండా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ, పండుగను సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. పతంగుల ఉత్సవాలలో పాల్గొన్న వారిలో చంద్ర ప్రకాష్, రాదే శ్యాం, అనిల్, శ్రీకాంత్, గప్పు తదితరులు ఉన్నారు.

## విద్యా ప్రమాణాల పెంపులో ఉపాధ్యాయ సంఘాల కీలక పాత్ర : డీఈఓ ఐ. విజయకుమారి



శామీర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 13)ః పీఆర్టీయూ తెలంగాణ డైరీ?2026, క్యాలెండర్ 2026ను మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా విద్యాశాఖాధికారిణి ఐ. విజయకుమారి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఉపాధ్యాయుల వృత్తి గౌరవాన్ని పరిరక్షిస్తూ విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడంలో ఉపాధ్యాయ సంఘాల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. విద్యార్థుల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ఉపాధ్యాయులు అంకితభావంతో సేవలందించాలని సూచించారు.పీఆర్టీయూ తెలంగాణ డైరీ, క్యాలెండర్‌లు ఉపాధ్యాయులకు అవసరమైన విద్యా సమాచారం, సంఘ కార్యక్రమాలు, విద్యా సంవత్సరం దిశానిర్దేశాలను సమగ్రంగా అందిస్తున్నాయని ఆమె ప్రశంసించారు. ఇవి ఉపాధ్యాయులకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ తెలంగాణ మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షులు టి. శ్రీధర్, ప్రధాన కార్యదర్శి రామిడి వెంకట్రామ్ రెడ్డి, మాజీ అధ్యక్షులు యం. మోహన్ రెడ్డి, ఏడీ లింగనాదం, రామకృష్ణా తదితరులు పాల్గొన్నారు. సంఘ బలోపేతంతో పాటు విద్యా వ్యవస్థ పటిష్టతే లక్ష్యంగా పనిచేస్తామని వారు తెలిపారు.కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో సాగగా, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణను విజయవంతం చేశారు.

## దిర్సంపల్లిలో క్రికెట్ టోర్నమెంట్ సీజన్-1 ప్రారంభం



దోమ, మేజర్ న్యూస్ (జనవరి 13)ః దిర్సంపల్లి తండాలో క్రికెట్ టోర్నమెంట్ సీజన్ 1 ను బీఎంపీ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్ట్యా నాయక్ ప్రారంభించారు. టోర్నమెంట్ కు టీషర్ట్ లను డొనేట్ చేసిన పోలీస్ కానిస్టేబుల్ అంగోత్ రాజు నాయక్ మొదటి ప్రైజ్ రూ. 10,000, రెండవ ప్రైజ్ రూ. 5,000 గెలిచినవారికి బహుమతులు బీఎంపీ పార్టీ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్ట్యా నాయక్ ప్రధానం చెయ్యడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్,ఎల్ ఏచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి కేతావత్ రవీందర్ నాయక్ బీఎంపీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నేనావత్ హరి నాయక్, దిర్సంపల్లి తండా ఉప్ప సర్పంచ్ సోమ్లా నాయక్, మాజీ ఉప్ప సర్పంచ్ మోతిలాల్,యువజన సంగం నాయకులు, తుల్సిరామ, దేవేందర్, మోతిలాల్, లక్ష్మణ్ నాయక్, జి.వి.ఎస్. దోమ మండల అధ్యక్షులు నేనావత్ సునీల్, గిరిజన మోర్చా జిల్లా కార్యదర్శి సంతోష్ నాయక్,ఎల్ ఏచ్ పి ఎస్ దోమ మండల కార్యదర్శి మూడవత్ రవీందర్, దేవా నాయక్, గ్రామ పెద్దలు యూవకులు తదితరులు పాల్గొన్నారు.

## కొమరబండ గ్రామంలో ప్రేమియర్ లీగ్ సీజన్ 8 క్రికెట్ క్రీడలు ప్రారంభం

### క్రీడాపోటీలను ప్రారంభిస్తున్న సర్పంచ్ పద్మమ్మ గోపాల్ క్రీడలలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు







షాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 13) క్రీడల్లో రాణిస్తే యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కొమరబండ సర్పంచ్ కుక్కల పద్మమ్మగోపాల్ అన్నారు.మండల పరిధిలోని కొమరబండలో మంగళవారం కొమరబండ ప్రీమియర్ లీగ్ సీజన్ - 8 క్రికెట్ పోటీలను సర్పంచ్ కుక్కల పద్మమ్మ గోపాల్ గ్రామ పెద్దలతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి పోటీలు ఎంతగానో ఉపయోగపడుతాయని తెలిపారు. క్రీడల్లో రాణిస్తేనే యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. ఈ పోటీల్లో 4 జట్లు పాల్గొంటున్నాయని తెలిపారు. అందులో ఒక జట్టుకు రాధాకృష్ణ, గంధం రమేష్ టీ షర్ట్స్ ను స్పాన్సర్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, క్రీడాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించాలి : సీఐ కె.సీతారం



కందుకూరు, మేజర్‌న్యూస్( జనవరి 13): రోడ్డు భద్రత ప్రామాణాలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కందుకూరు ఎస్ఎచ్‌వో కె.సీతారాం అన్నారు. మంగళవారం కందుకూరు మండల కేంద్రంలోని అరివ్ అలీవ్ మిర్చి కంపెనీలో రోడ్డ భద్రతపై కార్మికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ... రోడ్డుపై వెళ్లే టప్పుడు, దాటే టప్పుడు జాగ్రతలు పాటించాలని,రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు తీసుకోవాల్సిన భద్రతా చర్యలు నిర్దేశాలు అందించారు. మోటార్ సైకిల్, కారులో ప్రమాణించే సమయంలో సీల్ట్‌బెల్ట్, హె ల్మెట్ తప్పని సరిగా దరించాలన్నారు.మద్యం తాగి వాహనాలు నడప వద్దని,అధికవేగం ప్రమాదాలకు దారిస్తుందని అన్నారు. ట్రాపిక్ నిబంధనలు పాటించడం, క్రమశిక్షణ పాటించాల్సిన అవసరం ఉందని కార్మికులకు,ఉద్యోగులకు సూచించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నూతనకల్‌లో బీఆర్ఎస్ కార్యకర్తల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు : మహిళలతో కళకళ



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 13)ః ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని నూతనకల్ గ్రామంలో టీఆర్ఎస్ కార్యకర్తల ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, ముఖ్యంగా మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై పోటీలను విజయవంతం చేశారు.ఈ సందర్భంగా భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ? నూతనకల్ గ్రామంలో సంక్రాంతి పండుగ రెండు రోజుల ముందుగానే వచ్చేసినట్టుగా వాతావరణం కనిపించిందని, ఆడపడుచులు వేసిన ముగ్గులు గ్రామానికి ప్రత్యేక శోభను చేకూర్చాయని ప్రశంసించారు. మహిళల సృజనాత్మకత, సంప్రదాయ కళలపై ఉన్న ప్రేమ అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో భాస్కర్ యాదవ్, దయానంద యాదవ్, రాజమల్లారెడ్డి, నవీన్ రెడ్డి, చిన్నోళ్ల భాస్కర్, యూనిస్ పాషా, చిన్నోళ్ల జీవన్ తదితరులు పాల్గొన్నారు.ముగ్గుల పోటీలతో గ్రామం పండుగ కళతో ఉప్పొంగగా, మహిళల ఉత్సాహం, ప్రజల భాగస్వామ్యంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## ప్రేమించి యువకుడు పెళ్లి చేసుకోవడం లేదని మనస్థాపంతో యువతి ఆత్మహత్య

★ మైలార్‌దేవరంపల్లి గ్రామానికి చెందిన యువతి సీతారమ్మ



వికారాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 13)ః ప్రేమించిన యువకుడు పెళ్లి చేసుకుంటానని మోసం చేయడంతో ఓ యువతి ఆత్మహత్య చేసుకున్న ఘటన వికారాబాద్ పట్టణంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... వికారాబాద్ మండల పరిధిలోని మైలార్‌దేవరంపల్లి గ్రామానికి చెందిన సీతారమ్మ- ఎక్మామిడి గ్రామానికి చెందిన మాణిక్యంలు గత రెండు సంవత్సరాల నుండి ప్రేమించుకుంటున్నారు. వీరు వికారాబాద్‌లోని ఓ కోచింగ్ సెంటర్‌లో పరిచయం అయ్యారు. అయితే మాణిక్యం సీతారమ్మను పెళ్లి చేసుకుంటానని మాట ఇచ్చారు. తర్వాత నిరాకరించడంతో యువతి మాణిక్యం ఇంటికి వెళ్లి పెళ్లి చేసుకోమని రిక్వెస్ట్ చేసింది. అప్పటికి కూడా అతను నిరాకరించడంతో మోసం భరించలేక ఆవేదన తో తోటి స్నేహితులకు సీతారమ్మ ఫోన్ చేసి విషయం చెప్పింది. తల్లిదండ్రులకు ఏం చెప్పలేక మనస్థాపం చెంది మంగళవారం సాయంత్రం కొత్తగడి రైలు పట్టాలపై పడి యువతి ఆత్మహత్య చేసుకుంది. యువతి ఆత్మహత్య చేసుకోవడంతో గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి. స్థానిక పోలీస్‌లు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## పెండింగ్ డీఏ బకాయిలను ఏకకాలంలో చెల్లించాలి

### సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇల్లూరి క్రాంతికుమార్



కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 13): సీపీఎస్ ఉద్యోగుల డీఏ బకాయిలను వాయిదాల పద్ధతిలో కాకుండా జీపీఎఫ్ మాదిరిగా ఏకకాలంలో చెల్లించాలని తెలంగాణ సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇల్లూరి క్రాంతికుమార్ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేసేంత వరకు నిరంతర పోరాటం కొనసాగిస్తామన్నారు. ఉద్యోగులందరూ సంఘటితంగా పోరాడుతూ పాత పెన్షన్ విధానాన్ని సాధిం చుకుందామన్నారు.

## సఫీల్‌గూడలోని కట్టా మైసమ్మ అమ్మవారి దేవాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే టి. రాజాసింగ్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సఫీల్‌గూడలోని శ్రీ కట్ట మైసమ్మ దేవాలయంను మంగళవారం గోషామహల్ ఏమ్మెల్యే టి. రాజాసింగ్ సందర్శించి,అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక భక్తులనుద్దేశించి మాట్లాడుతూ నగరంలోని అమ్మవారి ఆలయాలను అపవిత్రం చేస్తున్న వారందరు పిచ్చోళ్లు అని చెప్పి,దేవాలయాన్ని అపవిత్రం చేస్తున్న వారిని పరోక్షంగా రక్షిస్తున్నారని ఆయన ఏద్దేవా చేశారు. గతంలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో అమ్మవారి విగ్రహాన్ని కాళ్లతో తన్ని ధ్వంసంచేసిన నిందితుడిపట్లకూడా ఏలాంటి కఠిన చర్యలు తీసుకోలేదని,పోలీసులు ఇకనైనా అమ్మవారి దేవాలయంను అపవిత్రంచేసిన నిందితులకు జైలుకు పంపితే చాలదు,వారికి బెయిల్ రాకుండ కఠిన సెక్షన్లు విధించేవిధంగా స్థానిక పోలీసులు తమవంతు కృషి చేయాలని ఆయన కోరారు. ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రంలోని రాష్ట్ర ప్రభుత్వం అక్కడి దేవాలయాలమీద,గోవులమీద దాడులు,హత్యలకు పాల్పడితే,కఠిన చర్యలు తీసుకుంటుందని ఆయన గుర్తు చేశారు.

## అరె కటిక ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అరె కటిక ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలండర్‌ను మంగళవారం బంజారాహిల్స్ మినిస్టర్ క్వార్టర్‌లోని రాష్ట్ర రవాణా ,బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసంలో సంఘం ప్రతినిధులతోకల్సి లాంఛనంగా నూతన సంవత్సరం క్యాలండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ అరె కటిక సమాజానికి సంబంధించిన బి.సి. డి గ్రూప్‌నుంచి బి.సి.ఏ గ్రూప్‌లోకి మార్చే అంశంపై తాను పూర్తి సహకారం అందిస్తానని ఆయన తగిన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కె.బి. శశింధర్‌రావు, ప్రధాన కార్యదర్శి కె. శ్యామ్‌సుందర్,ముఖ్య సలహాదారుడు డి. శివకుమార్,ఉపాధ్యక్షులు హెచ్. సతీష్, సంయుక్త కార్యదర్శి పి. నవీన్‌కుమార్,జె.సురేందర్, హెచ్. వెంకట్‌రావు, జె. సాయికుమార్‌తోపాటు సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఉల్లాసంగా గడిపిన పూర్వవిద్యార్థులు**



షాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 13)షాబాద్ మండల పరిధిలోని సర్దార్ నగర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1985-86 విద్యా సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు మంగళవారం సర్దార్ నగర్ ఓ ఫంక్షన్హాల్లో కలుసుకొని 40 సవంత్సరాల తరువాత తీపి జ్ఞాపకాలు పంచుకున్నారు. చిన్న తనంలో ఏర్పడిన స్నేహబంధం ఎప్పటికి మరిచిపోనిది. విడదీయరానిదని గుర్తు చేసుకున్నారు. వ్యాపార, ఉద్యోగ, కుటుంబాల రిత్యా ఎక్కడెక్కడో స్థిరపడినవారు ఒక్క చోటికి రావడం ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఈ రోజు ఎంతో సంతోషంగా ఉందని పూర్వ విద్యార్థులు సందడిగా గడిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు డి.ఏ. ప్రకటించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రిగార్కి కృతజ్ఞతలు-కొండూరు గంగాధర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నప్పటికి, ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి సంక్రాంతి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు డి.ఏ.ను ఇవ్వడం ఎంతో అభినందనీయమని,తమ కేంద్ర సంఘం తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి గార్కి, రాష్ట్ర మంత్రివర్గానికి తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం తరపున సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆవిష్కరించిన స్కూల్ ఏడ్యుకేషన్ హైదరాబాద్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఎం. సోమిరెడ్డి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః"సూర్య" దిన పత్రిక నూతన సంవత్సరం క్యాలండర్‌ను మంగళవారం స్కూల్ ఏడ్యుకేషన్ హైదరాబాద్ రీజినల్ డైరెక్టర్ ఎం. సోమిరెడ్డి లాంఛనంగా తన కార్యాలయంలో సూర్య దినపత్రిక సిటీ స్టాఫ్ రిపోర్టర్ జి. శ్రీనివాస్‌జీతోకల్సి లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్.జె.డి. ఎం. సోమిరెడ్డి మాట్లాడుతూ సూర్య దినపత్రిక బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలిచి, వారి సమస్యల పరిష్కారంలో ఎంతో కీలక పాత్రను పోషించిందని, పత్రికలు అటు ప్రజలకు, ఇటు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తున్నాయని ఆయన చెప్పారు.

## అఖిల భారత అరె కటిక సంఘం-అరె కటిక సంఘం కాటేదాన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అఖిల భారత అరె కటిక సంఘం,అరె కటిక సంఘం కాటేదాన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముగ్గుల పోటీని నిర్వహించారు. ఈ పోటీలో పలువురు మహిళలు,పిల్లలు ఎంతో ఉత్సాహంగా తమదైన శైలిలో అందరిని ఆశ్చర్యపరిచే విభిన్న రంగుల హరివిల్లుల ముగ్గులను ఎంతో సుందరంగా వేసి,అందరిని ఎంతో ఆశ్చర్యానికి గురిచేశారు. ముగ్గుల పోటీల విజేతలకు ముఖ్య అతిథులు అయిన దక్షిణ భారత కమిటీ సభ్యులు మురారికార్ ప్రశాంత్, రాష్ట్ర కమిటీ సభ్యులు అండేకార్ శ్రీనివాస్, నాగేశ్వర్‌రావులు సర్టిఫికేట్లను అందజేసి, సంక్రాంతి పండుగ శుభకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హీరేకార్ నాగేశ్వర్,హీరేకార్ జ్ఞానేశ్వర్,రావులకార్ విద్యాసాగర్, నడకుడికార్ రాజేందర్, హీరేకార్ మహేందర్,శ్రీకాంత్, భాస్కర్, బాబూలాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎం.ఎన్.జె. క్యాన్సర్ ఆసుపత్రివద్ద అన్నదానం నిర్వహించిన డా.ఎస్.ఎం. ముజీబ్ హుస్సేనీ



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః ఎం.ఎన్.జె. క్యాన్సర్ ఆసుపత్రి ప్రాంగణంలో మంగళవారం టిఎన్‌జివో కేంద్ర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ముజీబ్‌హుస్సేనీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముజీబ్‌హుస్సేనీ మాట్లాడుతూ తన తల్లిదండ్రులైన అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ పేరిట ప్రతి వారం క్యాన్సర్ ఆసుపత్రికివచ్చే రోగుల సహాయకులు,నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఆకలితో ఉన్న వారిని ఆకలిని తీర్చేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అసోసియేట్ ప్రెసిడెంట్ కస్తూరి వెంకట్, నగర అధ్యక్షులు కె. శ్రీకాంత్,కార్యదర్శి కె.శ్రీనివాస్, కె.ఆర్.రాజ్‌కుమార్,ఏ.వి.శ్రీధర్,ఖాదర్ బిన్ హసన్,శివకుమార్,ఉస్మాన్‌అలీ,రామకృష్ణ, వహీద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్లలో వాడుకకు పనికిరాని ఎలక్ట్రానిక్ వస్తువులను నిర్లక్ష్యంగా పారవేయకుండా మున్సిపల్ సిబ్బందికి అందజేయాలి : పురంధర్ రెడ్డి

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలో ఈ--వేస్ట్ నియంత్రణ దిశగా మరో కీలక అడుగు పడింది. ఆల్విన్ కాలనీ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి ఆదేశాల మేరకు రామకృష్ణ వీధిలో పాడైపోయిన ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ వస్తువులను ఉచితంగా సేకరించేందుకు మున్సిపల్ శాఖ డీసీఎం వాహనాన్ని ఏర్పాటు చేసింది. కాలనీలో పేరుకుపోతున్న పాత ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సక్రమంగా తొలగించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేశారు.
రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కాలనీవాసుల నుంచి విశేష స్పందన లభించింది. ఇంటింటా పాడైపోయిన టీవీలు, ఫ్రిజ్‌లు, ఫ్యాన్లు, మిక్సీలు తదితర ఎలక్ట్రానిక్ వస్తువులను మున్సిపల్ డీసీఎం వాహనానికి అందజేశారు. అలాగే కాలనీవాసులు శ్రీధర్ రావు, సూర్యనారాయణ, సునీత, సునీల్ పటేల్, కిషోర్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని పాత ఎలక్ట్రానిక్ వస్తువులను అప్పగించారు. ఈ సందర్భంగా పురెందర్ రెడ్డి మాట్లాడుతూ---ఇళ్లలో వాడుకకు పనికిరాని ఎలక్ట్రానిక్ వస్తువులను నిర్లక్ష్యంగా పారవేయకుండా మున్సిపల్ సిబ్బందికి అందజేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని ప్రజలను కోరారు. కాలనీలో ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకుంటూ వాటి పరిష్కారానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని అసోసియేషన్ ప్రతినిధులు స్పష్టం చేశారు. మున్సిపల్ యంత్రాంగం, కాలనీ సంక్షేమ సంఘాల సమిష్టి కృషితోనే పరిశుభ్రమైన పరిసరాలు సాధ్యమవుతాయని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది కుమార్, రమేష్, రవీందర్ నాయక్, స్వాతి, వెంకటమ్మ, శ్రీనివాస్ తదితరులు చురుకుగా పాల్గొన్నారు.